# మంత్రపుష్పం

మనం చదువుతున్న మంత్రపుష్పంలో ఋషులు ఏం చెప్పారు; సాలోచనగా ఎవరైనా యోచించారా? ఏ దేవుని ముందైనా ఏ దేవత ముందైనా స్త్రీ పురుష బేధం లేకుండా రాముడు, కృష్ణుడు, శివుడు, లక్ష్మీ, సరస్వతి, పార్వతి, వినాయకుడు, ఆంజనేయుడు ఏ దేవుడైనా దేవతైనా దేవాలయాల్లో చదివేది ఒకటే మంత్రపుష్పం. వీరందరూ ఒకటే. ఉన్నది ఒకటే. "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" సత్యం ఒక్కటే! దైవం ఒక్కటే!

నీవు భారతీయ ధార్మిక అంతఃస్రోతస్వినిని అర్థం చేసుకోలేకపోయినట్లే. భిన్నత్వంలోని ఏకత్వాన్ని గుర్తించనట్లే. ఆచార్య శంకరులు తమ కాలంలో ఉన్న విభిన్న ఆరాధన మార్గాలలోని ఆలోచనా విధానాలను ఏకత్రితం చేసి పంచాయతన విధానాన్ని ప్రవేశపెట్టారు. మంత్రపుష్పంలో ఏం చెప్పి ఉందో తెలుసుకోవటానికి ప్రయత్నించండి.

"సహస్రశీర్‌షం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్!
విశ్వం నారాయణం దేవమక్షరం పరమం పదమ్!!
విశ్వతఃపరమాన్నిత్యం విశ్వం నారాయణం హరిమ్!
విశ్వమేవేదం పురుషస్త ద్వాశ్వముప జీవతి॥
పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్॥
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానాం పరాయణమ్॥

వేయి (అనంత) తలలు, అనేక నేత్రములు (కళ్ళు) కలిగి, ప్రపంచానికి సుఖాన్ని కల్గించేవాడు, సర్వ వ్యాపకుడు, సమస్త ప్రాణకోటికి ఆధారమైనవాడు, శాశ్వతుడు, మంగళకరుడు, మోక్షప్రదాత, విశ్వమే తానైనవాడు, విశ్వాతీతుడు, విశ్వమునకు జీవనాధారమైనవాడు, వేదాదులచే ప్రశంసింప బడినవాడు, సర్వాంతర్యామియైన నారాయణునకు నమస్కారం" అంటున్నాం. ఒక శివలింగాన్నో, రెండు చేతులుగల విష్ణుమూర్తినో, రెండు చేతులు గల అమ్మవారినో బేధించిచెప్పడం లేదు. నారాయణు, నారాయణి ఒక్కటే. అందరు దేవతలూ, దేవుళ్ళూ కలిసిన రూపం శ్రీ వేంకటేశం!

పారిజాతవృక్షమును అపహరించినవాడు, భక్తుల పాపాలను హరించువాడు, గోపికల మనస్సును రంజింపజేసినవాడు, గోపికల వస్త్రములను అపహరించినవాడు, గోవులను కాచినవాడు, శ్రీకృష్ణరూపీయగు శ్రీనివాసుని సేవింతును.

**కంసాంతకం శంసనీయం సంశాంతం సంసృతిచ్ఛిదం**
**సంశయచ్ఛేది సంవిత్కం శ్రీనివాసం భజే నిశమ్**

కంసుని వధించినవాడు, బ్రహ్మాది దేవతలచే స్తుతింపబడువాడు, శాంతిసౌఖ్యాలను ఇచ్చువాడు, భక్తులకు జన్మమృత్యురూపమగు సంసారమును తొలగించి ముక్తినొసంగువాడు, భక్తుల సంశయాలను పోగొట్టి తత్వజ్ఞానమును బోధించువాడు, కృష్ణరూపియగు శ్రీనివాసుని సదా సేవింతును.

**కృష్ణాపతిం కృష్ణగురం కృష్ణామిత్రమభీష్టదం**
**కృష్ణాత్మకం కృష్ణసఖం శ్రీనివాసం భజే నిశమ్**

సత్యభామకు భర్త, అర్జునునకు గురిదివు, ద్రౌపదికి రక్షకుడు, భక్తులకు అభీష్టముల నొసంగువాడు, కృష్ణ నామధేయుడగు వ్యాసమహర్షిరూపుడు, అర్జునునికి మిత్రుడు, శ్రీ కృష్ణరూపియగు శ్రీనివాసుని నేను ఎల్లప్పుడు కొలిచెదను.

**కృష్ణాహి మర్దనం కృష్ణం కృష్ణోపవన లోలుపం**
**కృష్ణాతాతం మహోతృష్టం శ్రీనివాసం భజే నిశమ్**

కాళీయుడను కృష్ణ సర్పమును మర్దించినవాడు, గోపబాలురతో, గోపికలతో యమునా తీరమందున్న ఉద్యానవనములలో విహరించుటయందు ఆసక్తిగలవాడు, కృష్ణవేణి నదికి జనకుడు, బ్రహ్మరుద్రాది దేవతల కంటే అధికుడగు కృష్ణరూపము గల శ్రీనివాసుని ఎల్లప్పుడు సేవించెదను.

**బుద్ధం సుబోధం దుర్బోధం బోధాత్మానం బుధప్రియం**
**విబుధేశం బుధైర్బోధ్యం శ్రీనివాసం భజే నిశమ్**

సజ్జనులకు తత్వజ్ఞానమును బోధించువాడు, దుర్జనులకు తెలియనలవి కానివాడు, జ్ఞానస్వరూపుడు, పండితులకు ప్రియుడు, జ్ఞానులకు మాత్రమే తెలియువాడు, బుద్ధరూపుడగు శ్రీనివాసును నేను అనవరతము భజింతును.

**కల్కినం తురగారూఢం కలికల్మష నాశనం**
**కల్యాణదం కలిఘ్నంచ శ్రీనివాసం భజే నిశమ్**

గుర్రము నెక్కినవాడు, భక్తుల కలిదోషాలను హరించువాడు, శుభములనొసంగు వాడు, దుష్టుడయిన కలిపురుషుని నాశమొందించువాడు, కల్కిరూపముతో అవతరించునట్టి శ్రీనివాసుని నేను ఎల్లప్పుడు కొలిచెదను.

## భక్తులకు వినతి

**వక్తుః శ్రోతుఃపాఠకస్య పారాయణ పరస్య చ**
**పరాత్పరో వేంకటేశః ప్రసన్నోభవతి క్షణాత్**

ఈ శ్రీనివాస తారావళిని చెప్పువారికి, వినువారికి, చదువుకునేవారికి, శ్రద్ధతో పారాయణం చేయువారికి పరమపురుషుడగు శ్రీనివాసుడు క్షణంలో ప్రసన్నుడవుతాడు.

**స్తోత్రేణానేన సంతుష్టో వేంకటేశశో రమాపతిః**
**యాన్ యాన్ కామాన్ కామయంతే**
**తాంస్తాన్ ముక్తిం దదాతి చ**

ఈ స్తోత్రముచే లక్ష్మీనాథుడగు వేంకటేశుడు సంతోషించి భక్తులు ఏమేమి కోరెదరో వాటినన్నింటిని ఇస్తాడు. మోక్షమును ప్రసాదిస్తాడు. ఇది సత్యము.

**నమః వేంకటేశాయ శుద్ధ జ్ఞాన స్వరూపిణే**
**వాసుదేవాయ శాంతాయ శ్రీనివాసాయ మంగళమ్**
**ఇతి శ్రీమదాదిత్య పురాణే శ్రీవేంకటేశ మాహాత్మ్యే**
**శ్రీనివాస తారావళి నామ స్తోత్రమ్**

**శ్రీకృష్ణార్పణమస్తు**

డా॥ కె.వి. రాఘవాచార్య గారికి కృతజ్ఞులం

## అమ్మకు అనుదిన అలంకారం




దసరా వస్తోందంటే అందరి దృష్టీ బెజవాడపైనే. నగరాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న కృష్ణమ్మ భౌతిక శరీరాల్ని శుద్ధిచేస్తుంటే, కొండపై కొలువుదీరిన కనక దుర్గమ్మ ఆత్మశుద్ధిని అనుగ్రహిస్తోంది. కీలుడనే యక్షుడి తపస్సును మెచ్చిన ఆదిదంపతులు అతడికి గిరి రూపాన్ని ప్రసాదించి దుర్గామల్లేశ్వరులుగా వెలిశారనీ, ఇంద్రుడు ఇక్కడ యాగం చేయడం వల్ల ఇంద్రకీలాద్రి అయిందని ధార్మికుల విశ్వాసం. పాశుపతంకోసం పార్థుడు ఇక్కడే తపస్సు చేశాడని ప్రతీతి. ఆదిశంకరులు శ్రీచక్ర ప్రతిష్ఠాపనవల్ల ఇక్కడ అమ్మవారి ఉగ్రరూపం ప్రసన్నంగా మారిందన్న కథనం సుప్రసిద్ధం. అధిష్టాన దేవత దుర్గమ్మ. రక్తబీజాసురుణ్ని సంహరించినందువల్ల పసుపు, కుంకుమార్చనలు ఇక్కడ నిత్యం నిర్వహిస్తారు. అగస్త్యముని ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్టించాడని స్థల పురాణం చెబుతోంది. విష్ణుకుండిన రాజైన మాధవవర్మ ఈ ఆలయాన్ని నిర్మించాడని శాసనాల్లో ఉంది. సింగభూపాలుడు, శ్రీకృష్ణదేవరాయులు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. ఏటా దసరా నవరాత్రుల సందర్భంగా ఇక్కడ అమ్మవారిని-బాలాత్రిపుర సుందరి, గాయత్రి, అన్నపూర్ణ, శ్రీమహాలక్ష్మీ, లలితా త్రిపురసుందరి, సరస్వతి, దుర్గ, మహిషాసుర మర్దిని.

# చరిత్రలో ఇదో కొత్త అక్షరంలో క్షరంకాని పంచభూత శక్తి ఉన్నది!

## సాహితీయజ్ఞం పన్నెండు గంటలు పంచదారవంటి తెలుగులో సాహితీ ప్రసంగం చేసిన సాహితీ సవ్యసాచి ద్వా.నా. శాస్త్రి

కవులను కన్న తెలుగుతల్లి గర్భంబు ధన్యంబు అన్నాడు సహజకవితా చక్రవర్తి జాషువా. ఆశుకవిత్వంలో ఆధునికమూ, అభ్యుదయమూ, చారిత్రకమూ స్వాంతము తెచ్చినవాడు **జాషువా** ఐతే, వచనపచనంలోవాగ్వైభవంచూపినవాడు **ద్వా.నా. శాస్త్రి**. విశ్వనాథవారు చెప్పినట్లు శాస్త్రిగారు సోదోహరణంగా చెప్పిన చాటువులు, ఛమక్‌లు అచ్చమగు తెలుగులో గద్యమూ, పద్యముల్లో ఏదో సంగీతం విన్నట్లు హృద్యంగా ఉంటుంది. వాడిన పదాన్ని వాడకుండా, సొగసు సొంపులను వాడనీయ కుండా వేడి అన్నంలో ఆవకాయను కలుపుకుని, అప్పటి రోజు తీసిన వెన్నె నంజుకుంటూ తింటున్న ప్పుడు ఎంతటి రుచ్యంగా ఉంటూ నోరు ఊరిస్తూం టుందో అంతకన్నా హెచ్చు రుచ్యంగా ఉంటుంది. ద్వా.నా.శాస్త్రి పలుకుతేనెల తెలుగు తల్లి భారతి ఆయన గళంపై, కలంపై త్యాగరాజు కీర్తనం పోతన పదాలపై పల్లకీనందు విహరిస్తుందా, విహారం చేస్తుందా అన్నది నాకే కాదు అనేక మంది శ్రోతల స్పందన, ఆయనతో నాకు పరిచయం తక్కువైనప్పటికినీ పలుమార్లు పలు సభల్లో కలిసాను. ఆయన నిగర్వి, నిరాడంబరుడు. పూర్వపర తెలుగు సాహిత్యమంతా ఆయన మస్తిష్కంలో నిక్షిప్తమై ఉంది. ఆసువుగా, అనర్ఘళంగా ప్రవహిస్తూం టుంది. సరస్వతీ ప్రసన్నత, లక్ష్మి ప్రసన్నతలు కల పండితుడు. తెలుగు భాషావాది, భాషాప్రియుడు, ఇంకా చెప్పాలంటే ఆయననొక ఎన్‌సైకోప్లీడియా! వ్యాకరణవేత్త, వ్యాఖ్యవేత్త. ఆయన కలం చిందులు లేని పత్రిక, ఆయన గళం విందుపరచిన సభా ఉండ దన్నది సత్యం. ఆగస్టు 25వ తేదీనాడు హైదరా బాద్‌లోని త్యాగరాజ మందిరంలో వంగారీ ఫౌండేషన్, అమెరికా, వంశీ ఆర్ట్సు థియేటర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చిత్రాతివిచిత్రమైన సాహితీ సభ ఉదయం 8 గం॥ల నుంచీ సాయంత్రం 8 గంటల వరకూ పన్నెండు గంటలపాటు **పగలే సాహితీ వెన్నెలలను** ఆవిరామంగా కురిపించి తాను ధన్యతనొంది అందర్నీ ధన్యులను కావించిన 'ద్వా.నా.శాస్త్రి' వర్యులకు మా శుభాశీస్సులు. ఇదేదో లింకా రికార్డు కోసం, గిన్నీస్‌రికార్డు కోసం జరిపిన కార్యక్రమం కాదు. అష్టావధానం కాదు, అఖండగానం కాదు. పన్నెండు గంటలపాటు పన్నెండు అంశాలపై గ్రుక్క త్రిప్పుకోకుండా చేసిన ఉపన్యాసం.



**తెలుగు సాహిత్యం సమాజహితం కోసం, మానవ జీవితాల వికాసం కోసమేనని చాటి చెప్పిన ద్వా.నా. ప్రసంగం అనిర్వచ నీయమైన అనుభూతిని కలిగించింది.**

'నన్నయ రెండున్నర పర్వాలు రాసి అస్తమించటం, తర్వాత తిక్కన చేపట్టడం ఆంధ్రుల అదృష్టం'

'అందరూ కవులు కాలేరు. కవులైనవారు మాట్లాడలేరు. కవిని కన్న తల్లి గర్భంబు ధన్యంబు. ఒకే వ్యక్తిపై, చెప్పింది చెప్పకుండా, మాండలిక పదాల సొగసుతో 32 వేల కీర్తలను రాసిన మన అన్నమయ్య మనకిచ్చిన గౌరవం.

చేత పుస్తకం లేదు. కలం కాగితాలు నోటులు లేవు. ఆశువుగా పారిన మందాకిని. ఏ భాషా సాహి త్యంలోనైనా 12 గంటల పాటు నిర్విరామ ప్రసంగం చేసిన చరిత్రలేదు. ఆ గౌరవం మన తెలుగు భాషకి దక్కించినవారు మనత తెలుగు సారస్వతవేత్త ద్వా.నా.శాస్త్రి. వచ్చినవారంతా చివరిక వరకూ ఉండీ కాగితాలు, పుస్తకాలు పెట్టుకొని రాసుకున్నారు. హాలు నిండి, బయట కుర్చీలు వేసుకుని ఓపిగా విన్నారు. విషయవివేచనతోపాటు విమర్శకూడా ఉండటం, సమకాలీనత ఉండటం కారణంగా ఈ కార్యక్రమం అందరినీ అలరించింది.

తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలతో ప్రారంభిస్తూ తొలి తెలుగు శాసనం వేయించిన ఎరికల్ ముత్తు రాజుకి ముందుగా నమస్కరించాలనీ, తెలుగు మాతృ భాష కానివారు తెలుగును ఎక్కువగా ఆదరించారనీ అందు ముఖ్యంగా సి.పి.బ్రౌన్‌కి తెలుగుజాతి ఋణపడి ఉందనీ చెప్పారు. జానపద సాహిత్యం నిరక్షరాస్యుల గుండె చప్పుళ్ళు ఉన్నాయని ఉద్ఘాటించారు.

తిక్కన భారతంలోని నాటకీయతను, శ్రీనాథుని పాండిత్య పటిమను, పోతన భక్తి పారవశ్యాన్ని తెలియజేస్తూ రాయలకాలంలో శృంగారం ఎక్కువవ టానికి సమకాలీన రాజకీయ సాంఘిక స్థితులు కారణం అన్నారు.

అన్నమయ్య, త్యాగయ్యల సంఘ సంస్కరణ భావాలను వెల్లడిస్తూ మన శతక సాహిత్యానికి మించిన 'వ్యక్తిత్వ వికాస సాహిత్యం' (పర్సనాలిటీ డెవలప్‌మెంట్ లిటరేచర్) ప్రపంచంలోనే లేదని బల్లగుద్దినట్టు చెప్పారు. జాషువా విశ్వనాథులను సోదాహరణంగా ఉగ్గడించారు.

ఆచార్య మసన చెన్నప్ప, ఆచార్య వెలిదండ నిత్యా నందరావు, బి.ఎస్. రాములు, డా॥ ఓలేటి పార్వతీశం, ఆచార్య చేరా, శ్రీ జి. వరదాచారి వంటి సాహితీవేత్తలు, పత్రికా రచయితలు ఎందరో మేధావులు పాల్గొన్నారు. తొలుత సాంస్కృతిక శాఖ సంచాలకులు డా॥ రాళ్ళబండి కవితా ప్రసాద్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ముగింపు సభలో జస్టిస్ గోవిందరాజులు, శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ బైస దేవదాసు, డా॥టి. రమేష్, ఆకెళ్ళ రాఘవేంద్ర, వంశీ రామరాజు, శ్రీ కళా వేంకట దీక్షితులు పాల్గొని శ్రీ ద్వానాశాస్త్రిని ఘనంగా సత్క రించారు. ●



# మాతృభాష తెలుగు మహిలో మహనీయమైన భాష

రవాణా సౌకర్యాలు లేవు, చుట్టూ మహాసముద్రాలు. గాలి కూడా చొరబడిన ప్రదేశాలూ, సూర్యుని కిరణాలు చొరబడని ప్రదేశాలు ఇప్పటికీ ఉన్నాయ్. అప్పటికీ, ఇప్పటికీ చీకటితోనే పెనుగాడే ఖండాలున్నాయ్. అలాటి ప్రదేశాలన్నిటిలోకీ తెలుగువాడు చొరబడ్డాడు. అలాటి ప్రదేశాలలోకి వెళ్ళి రత్నాలు, సువర్ణాభరణాలు, వస్త్రాలు, శ్రవణపేయంగా ఉండే తెలుగు ఇతిహాసిక సాహిత్యాన్ని, రామణీయకమైన తెలుగును తీసుకుని వెళ్ళి అక్కడి ప్రవాసుల దోసెళ్ళలో కొసరి కొసరి పోసారు. అక్కడనే మన తెలుగు ఉన్నది. మన ప్రాచీన, నవీన తెలుగులు ఏమిని ఉగ్గడించారో చదవండి.

దండకారణ్యంలోని దట్టమైన గుహల్లో వెయ్యి, వెయ్యిన్నర ఏండ్ల తెలుగు ఋషి సత్తముణ్ణి చూసానన్నారు సిద్ధేంద్ర భారతీ స్వామి!


స్వామివారు అరణ్యం సందర్శించినప్పుడు తెలుగులో మాట్లాడుతుండగా ఓ గుహలోంచి సింహంలా తలజుట్టూ, వొళ్ళంతా 'జూలు'గా చర్మం కూడా తెలియని స్థితిలో శరీరంగల నిలువెత్తు మరో మనిషి వచ్చారుట. వచ్చీ రాగానే "ఎవరవు బాబూ! చక్కని తెలుగు మాట్లాడుతున్నావ్" అని అడిగారుట. స్వామి చిరుమందహాసంతో ఎదురు చూడని ఆ అపూర్వ పురుషునికి అంజలి ఘటిస్తూ "ఇది మా పోతనగారు భాగవతంలో వ్రాసిన పద్యం" అని చెప్పగా– ఆయన "పోతన ఎవరుబాబు?" అని అడిగారట. "వందల సంవత్సరముల క్రితం ఆయన చక్కని పద్యాలతో మహా భాగవతం వ్రాసారు. పోతనగారిని ఎరుగని తెలుగు వారుండరు" అన్నారు స్వామి.

"అలాగునా, నేను యీ అరణ్యానికి వచ్చి వెయ్యి సంవత్సరాలు దాటి ఉంటుందిలే! నాకు తెలిసే అవకాశం లేదు" అన్నారంటే ఆయనకు ఎంత వయసు ఉంటుంది. ఘోర క్రూరమృగాలు తిరిగే అరణ్యంలో అన్ని వందల సంవత్సరాలుగా 'తెలుగును' ఇప్పటి తెలుగుగా స్వచ్ఛంగా మాట్లాడుతుండే వారున్నారంటే ఇలా కొండలు, కోనలు, హిమపర్వత శ్రేణుల్లోనూ ఎంతమంది తెలుగువారుండవచ్చు. వారు త్రైలింగ స్వామిలా వందలకుపైగా ఏళ్ళ నుండి ఉండి ఉంటారు. అదీ తెలుగు భాషా మహిమ. ఇది దైవభాష. ●



*ఏ ప్రఫుల్ల సుమంబుల*
*ఈశ్వరునకు*
*పూజసల్పితినో యేను*
*పూర్వమందు*
*కలదయేని పునర్జన్మ*
*కలుగుగాక*
*మధుర మధురమౌ తెలుగు నా మాతృభాష*

**– రాయప్రోలు సుబ్బారావు**



*మొలక లేతదనము*
*తవిరుల నవకంబు*
*మొగ్గ సోగదనము పువ్వు*
*తావి*
*తేనె తీయదనము*
*తెనుగునకే గాక*
*పరుష సంస్కృతాఖ్య భాషకెద్ది?!*

**– ఆదిభట్ల నారాయణదాసు**



*ఒక్క సంగీతమేదో పాడునట్లు*
*భాషించునప్డు విన్పించు భాష*
*విస్పష్టముగనెల్ల విన్పించునట్లు స్ప*
*ష్టోచ్చారణంబున నొనరు భాష*
*రసభావముల సమర్పణ శక్తియందున*
*అమరభాషకు దీటైన భాష*
*జీవులలోనున్న చేవయంతయు చమ*
*త్కృతి పల్కులన్ సమర్పించు భాష*


*భాషలోకపది తెలిసిన ప్రభువు చూచి*
*భాషయన నిద్దియని చెప్పబడిన భాష*
*తనర ఛందస్సులోని యందమ్ము నడక*
*తీర్చి చూపించినట్టిది తెలుగు భాష*

**– విశ్వనాథ సత్యనారాయణ**




*ఆంధ్ర భాష యమృత*
*మాంధ్రాక్షరంబులు*
*మురువు వొలుకు గుండ్ర*
*ముత్తియములు*
*ఆంధ్రదేశమాయురారోగ్య వర్ధకం*
*ఆంధ్రజాతి నీతి నను చరించు*

**– వేటూరి ప్రభాకరశాస్త్రి**



*ఆంధ్రుడవై జన్మించితి*
*వాంధ్రుడవై యనుభవింపు*
*మాయుర్విభవం*
*బాంధ్రుడవై మరణింపుము*
*ఆంధ్రత్వము లేని*
*బ్రతుకు నాసింపకుమీ!*

**– తుమ్మల సీతారామమూర్తి**



*మున్నీటిని చేనీని ఆనకట్ట*
*వుండెవాలు*
*జీవనదులు పారునీరు*
*సస్యాలకు చనుబాలు*
*ఈనాడో ఆనాడో వేలాది*
*ఏండ్ల క్రింద*
*ఆ గుట్ట ఈ గుట్ట సాగి కలిసి నిలిచినట్లు*
*కట్టలపోసెను ఆంధ్రుడు, పాకాల–లఖ్నారం*
*రామప్ప వంటివెన్నో సాగరాల బోలుచెర్లు*
*పుట్టుగుణమో! మట్టి గుణమో?*
*నీటి గుణమో! గాలి గుణమో?*
*అన్నపూర్ణ నామాంకిత ఆంధ్రావని సౌభాగ్యమో?*
*సేద్యమంటే సంబరపడు కాపుబిడ్డ తెలుగువాడు*
*చెట్టుకొట్టి, మెట్టతవ్వి, కంపపొదల నరికి కాల్చి*
*పుడమి దున్ని పండించిన మొదటివాడు*
*తెలుగువాడు*

**– కాళోజీ నారాయణరావు**



*అన్యభాష పైని అధికార*
*మబ్బుదు*
*అంతుపట్టదేని సొంతభాష!*
*మొదలు నేర్వకున్న తుదనెట్టు నేర్చురా!*
*వాస్తవమ్ము నార్లవారి మాట!*

**– నార్ల వెంకటేశ్వరరావు**

*తెనుగుదేలయన్న దేశంబు తెనుగేను*
*తెనుగు వల్లభుండ తెనుగొకండ*
*ఎల్ల నృపులు కొలువ ఎఱుగవే బాసాడి*
*దేశభాషలందు తెలుగు లెస్స!*

**– శ్రీకృష్ణదేవరాయలు (ఆముక్త మాల్యద)**

❊ ❊ ❊

*జనని సంస్కృతంబు సకల భాషలకును*
*దేశభాషలందు తెలుగు లెస్స!*
*జగతి తల్లి కంటె సౌభాగ్య సంపద*
*మెచ్చుటాడు బిడ్డ మేలుగాదె!*

*–శ్రీనాథుడు/ వినుకొండ వల్లభామాత్యుడు (క్రీడాభిరామము)*

If you want Comfortable Stay - Stay at

badam group

BADAM BALAKRISHNA HOTEL

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

The Purest Treasurer Mortal Times
Afford is Spotless Reputation

# సుందర క్షేత్రం 'శృంగేరి'

## ఆది శంకర భగవత్పాదులు ప్రతిష్టించిన శ్రీ శారదాలయ క్షేత్రం అమరశిల్పి జక్కన నిర్మించిన ఆలయాలు!



సకల విద్యామతల్లి ఆ శారదాంబను అర్చించి శృంగేరీ శంకర జగద్గురువులందరూ జగద్విఖ్యాతి పొందారు. యాదేవీ సర్వభూతేషు, బుద్ధిరూపేణా, శక్తి రూపేణా, శాంతి రూపేణ, శ్రద్ధారూపేణ, కాంతి రూపేణ, లక్ష్మీరూపేణ, దయారూపేణ, మాతృరూపేణ సంస్థితాః నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః


సమస్త కోటియందు బుద్ధి, శక్తి, శాంతి, శ్రద్ధా, కాంతి, లక్ష్మి దయాగుణాలతో మాతృరూపంలో ఏ దేవత దర్శనమిస్తుందో ఆమే సరస్వతీమాత. ఆవిడే శారదాంబ. ఆ దేవియే ముగురమ్మల మూలపుటమ్మ.

కుపుత్రో జాయేతక్వచ దపి కుమాతా నభవతి. ఈ లోకంలో చెడ్డ కొడుకులుంటారు గాని, చెడ్డ తల్లి మాత్రం ఉండదు అంటారు జగద్గురువు ఆదిశంకరాచార్యుల వారు. అమ్మ అంటే లోకమాత. పరమపావని, అలాంటి త్రిభువన జనని ఎన్నోచోట్ల ఎన్నో రూపాల్లో వెలసి అందర్నీ ఆకట్టుకుంటూ ఉంది. ఆ అమ్మలగన్న అమ్మ సకల విద్యా అధిదేవతగా నెలకొన్న శృంగేరి దివ్యక్షేతం సహ్యాద్రి పర్వత పంక్తుల్లో పచ్చని ప్రకృతి బడిలో ప్రశాంత వాతావరణంలో తనవు పులకింప చేసే శిల్ప కళా వైభవంతో అలరారుతున్న 'శృంగేరి' కర్నాటక రాష్ట్రం చిక్కమగళూరు జిల్లాలో తాలూకా కేంద్రంగా విలసిల్లుతున్న దివ్యక్షేత్రం తుంగభద్రానదీ ఒడ్డున అలరారుతోంది. శ్రీమద్రామాయణం, స్కాందపురాణంలోని సహ్యాద్రి ఖండాలలో శృంగేరికి సంబంధించిన ప్రస్తావనలు ఉన్నాయి. ఒకప్పటి విభాండన మహర్షి ఆశ్రమ వాటికయే నేటి శృంగేరి అని అవగతమవుతుంది. విభాండన మహర్షులవారి కుమారుడే ఋష్యశృంగుడు. ఆ ఋషి కుమారుడు పేరు మీదే ఈ క్షేత్రానికి శృంగ గిరి అనే పేరు వచ్చింది. కాలక్రమంలో శృంగేరిగా రూపాంతరం చెందింది. నిత్యహోమాలు, యజ్ఞయాగాదులతోను నిత్యం విలసిల్లే మహాపుణ్యక్షేత్రమిది. శృంగేరిలో శారదాంబ అమ్మవారిని సాక్షాత్తు జగద్గురు ఆది శంకరాచార్యులవారు నెలకొల్పారు. ఆయన తన జ్ఞానయాత్రలో భాగంగా లోకసంచారం చేస్తూ ఈ ప్రదేశానికి రావడం జరిగింది. ఇక్కడి ప్రకృతి రమణీయతతో పాటు ఆయనను ఆకట్టుకున్న తాత్విక సత్యం ఒకటుంది. మండుటెండలో మిట్టమధ్యాహ్నం వేళ కాలుతున్న బండమీద అల్లాడుతున్న ఓ నిండు గర్భిణీ అయిన మండూకం (కప్ప)కి ఎండ తగలకుండా ఓ నాగుపాము పడగవిప్పి గొడుగు పడుతోంది. తాను ఆకలిగా ఉన్నానన్న సంగతి సైతం మరచి కదలలేకపోతున్న ఆ కప్పకి తన పడగతో గొడుగుపట్టిన ఆ పాము దయార్ద్రహృదయానికి ఆదిశంకరాచార్యులవారు పరవశించిపోయారు. ఇది ఖచ్చి తంగా ఆ స్థలమహత్యమేనని ఆయనకు ఆ సందర్భంలో బోధపడింది. అదే ఆయన తన మొత్తం జీవిత కాలంలో మూడొంతుల కాలం ఈ క్షేత్రంలోనే గడపడానికి కారణమైంది. పాము, కప్పల దృశ్యం ఆదిశంకరాచార్యుల వారి అద్వైత ఆవిర్భావానికి అనువైన ఆలోచనకు ప్రేరణ కలిగించింది. ఈ నేపథ్యంలో ఆర్ష సంస్కృతిని అజరామరంగా చేయడానికి అనుకూలంగా విద్యాపీఠాన్ని విద్యాదేవి ఆలయాన్ని నిర్మించాలన్న సంకల్పం ఆయనకు కలిగింది. ఈ సందర్భంలోనే దేవంలో నలు దిశలా నాలుగు వేదాలకి ప్రతీకలుగా నాలుగు అమ్నాయ పీఠాల్ని నిర్మించాలన్న నిర్ణయానికి పునాది ఏర్పడింది. వాటిలో శృంగేరి పుణ్యక్షేత్రం మొదటిది. దక్షిణా మ్నాయం శారదపీఠం. ఇక్కడి శారదామాత లలితాంబ. త్రిభువన జనని, శ్రీదక్షిణామూర్తి స్వరూపిణి, అమ్మవారు చిమ్ముద్రాధారిణిగా చిరునవ్వులు చిందిస్తూ ఉంటుంది. ఆ తల్లి నాలుగుచేతులా శుకము, జపమాల, అమృతకలశం, పుస్త ధారణియై దర్శనమిస్తుంది. అమ్మవారి చేతిలోని పుస్తకం విజ్ఞాన సర్వస్వం. జపమాల లోని తులసీఫలాలు ప్రపంచంలోని అన్ని భాషలలోని వర్ణాలకు ప్రతీకలుగా సప్తవర్గ రంతమై శోభిల్లుతుంటాయి. అమృత కలశం జ్ఞాన దాహార్తిని తీర్చే దివ్య సుధ. **(తరువాయి 20వ పేజీలో)**





శ్రీరామనవమి రోజున శ్రీరామచంద్రస్వామివారిని అభిషేకిస్తున్న శ్రీ జగద్గురువు శ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి వారు



నిండు గర్భిణితో వున్న కప్పకు నీడనిస్తున్న నాగదేవత

# ఇరువురు గోటేటి వంశపు రచయిత్రులు

*గుంటూరులోనే ఉన్నారని, వారిని గురించి సూక్ష్మీకరించి సూచించిన తిరునింద్రావూరు వాస్తవ్యులు 'బాలబాంధవ' గంగరాజు మోహనరావు గారికి కృతజ్ఞులం.*

*గోటేటి వంశం సాహితీ సంపన్నుల వంశం. దైవభక్తీ, దానశీలం అపారం. కంచిపరమాచార్య చంద్రశేఖర సరస్వతీ స్వామివారికి గోటేటి వంశజులపై అపారమైన కరుణ,ఆప్యాయతలున్నాయ్.*

*మా చిన్నతాతగారైన గోటేటి విఘ్నేశ్వరుడిగారి మనుమడూ ప॥గో॥ జిల్లా, భీమవరం సమీపంలోని 'ఉండి'లో దశాబ్దాలపాటు వైద్యవృత్తిలో ఉన్న డా॥ గోటేటి సూర్యనారాయణగారు ప్రతీ సంవత్సరమూ పూజ్యులు పరమాచార్యవారి పుట్టినరోజున కాషాయంలో తడిపిన ఖద్దరు వస్త్రాలను బహూకరించి వెళ్ళేవారు. పరమాచార్య వాటినే కట్టేవారు. నాకు వారి ఆశస్సులనే అనుగ్రహించారు. అలాటి పవిత్రత సంతరించుకున్న గోటేటి వంశానికి చెందిన ఇరువురు రచయిత్రులు గుంటూరులో ఉన్నారంటే నాకెంతో ఆనందం కల్గింది. గంగరాజు మోహనరావుగారి భాషా శైలిలోనే వారి గూర్చి వివరిస్తున్నాం:*

## గోటేటి గౌరీ సరస్వతి

గౌరీ సరస్వతి పేరులోనే పెన్నిధి ఉన్నది. గుంటూరులోని అచ్యుతుని వెంకట త్యాగరాజరావు, పర్వతవర్ధినీ దంపతులు కుమార్తెగా 1945 సం॥ములో జన్మించారు. విద్యాభ్యాసం గుంటూరులోనే జరిగింది. 1964లో ఎంఏ తెలుగు డిగ్రీ సంపాదించారు. చిన్నప్పట్నుంచీ చదువులో చురుకుగా ఉండే ఈమె సాహిత్యంపై అభిరుచి పెంచుకున్నారు. 1967 సం॥ములో గోటేటి సత్యనారాయణగారి సుబ్బారావుగారితో వివాహం జరిగింది. గోటేటి సుబ్బారావుగారు గుంటూరులోని వ్యవసాయశాఖలో పనిచేస్తున్నారు. గౌరీ సరస్వతిగారికి హిందూ దేవాలయాలంటే ఇష్టం. 2000లకు పైగా హిందూ దేవాలయాలు దర్శించి ఆయా యాత్రాస్థలాలపై క్షేత్ర దర్శనము అనే పుస్తకమును రచించి వెలువరించారు. 2004లో వాగ్గేయ కారకులవు పనిద్వాణి అను మరొక పుస్తకమును వెలువరించారు. అదే వత్సరం 'నాదోపాసనల ఉమపురాణం' అనే పుస్తకము రచించి ప్రచురించారు. శ్రీరామతత్త్వము మీద రామరసార్ణవము అనే పుస్తకాన్ని 2006లో ప్రచురించిది. ఈ గ్రంథ రచన వివిధ పత్రికల్లో వివిధ శీర్షికల్లో భక్తి ప్రధానముగా గల వ్యాసరచనలకు ప్రేరణ యిచ్చింది. శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు, త్యాగరాజస్వామి కీర్తనలను సేకరించి, పుస్తకాలుగా వెలువరించారు. శ్రీరామ తత్త్వములో తూము నరసింహదాసు, భద్రాచల రామదాసు గురించిన వివరములను విశేషముగా ఆ గ్రంథంలో వివరించిరి. ఇటువంటి మహిళా రచయిత్రిని గూర్చి నాకు తెలిసిన వివరములను సేకరించి, అపురూపానుభవ ఆధిక్యతగల భక్తి సాహిత్య కవయిత్రిని గూర్చి సూక్ష్మీకరించడం ఏడుకొండల వేంకట రమణుని అనుగ్రహంగా భావిస్తూ కరుణాంతరంగుడైన వేంకటేశ్వరుడు రచయిత్రి గోటేటి గౌరీ సరస్వతిని ఆయురారోగ్య ఐశ్వర్యములిస్తూ, మరిన్ని దైవిక పరమగు రచనలను చేయాలని ప్రార్థిస్తున్నాను.

**గోటేటి వంశపు మరో మహిళా రచయిత్రి**

## గోటేటి లలితా శేఖర్

**1958** సంవత్సరము పశ్చిమ గోదావరి జిల్లాలోని 'ఉండి' గ్రామంలో భోగరాజు జోగిరాజు, కృష్ణకుమారి దంపతుల అనుంగుపుత్రికగా జన్మించారు. 1975 సంవత్సరము తన 17వ ఏట గోటేటి రాజశేఖర్‌గారితో ఈమెకు వివాహం జరిగింది. 1995 ఆంగ్లంలో ఎంఏ డిగ్రీ పొందారు. తరువాత గుంటూరు కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. లలితాశేఖర్‌గారి భర్త ఏలూరులో పెద్ద వ్యాపార సంస్థను నిర్వహిస్తున్నారు. తెలుగు పత్రికలలో మొట్టమొదట చిన్న చిన్న కథలు వ్రాయడం ప్రారంభించారు. 1995లో ఆంధ్రజ్యోతిలో మాయా అనే కథలో ఆమె కథారచనం ప్రారంభమైంది. జ్యోతి మాసపత్రిక దీపావళి సంచికల్లో వ్యాసాలు కథలు అనేకములు వ్రాసారు. ఈమెకు ఇద్దరు కుమారులు 1. గోటేటి చైతన్య. ఈయన గుంటూరులో ఆర్‌విఆర్ ఇంజనీరింగ్‌కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. ఈమె స్వగ్రామము గుంటూరే. వివాహం గుంటూరులోని గోటేటి రాజశేఖర్‌గారితో జరిగి గుంటూరు లోనే ఉద్యోగం చేస్తూ, సాహితీ అభిలాష కలిగిన లలితా శేఖర్ కథా రచయిత్రిగా, వ్యాసరచయిత్రిగా వెలుగొందడమెంతో ఆనందంగా ఉన్నది. ●

---

**(19వ పేజీ తరువాయి)** తల్లి ధరించిన రూపం వెనుక అద్వైతం ఉంది. ఆర్ష సంప్రదాయం ఉంది. అన్నింటిని మించి ఆధ్యాత్మిక చింతనలో యావద్భారత జాతి గర్వించదగిన దార్శనికత దాగి ఉంది. ఈ క్షేత్రంలో అమ్మవారిని సేవించుకున్నవారికి సుఖ సంతోషాలు అన్నింటినీ మించి మానసకి ప్రశాంతత, స్థిరచిత్తం, కార్యసాధనా సామర్థ్యాలను ప్రసాదించే అమృత స్వరూపిణి ఆ తల్లి. శారదాదేవి ఆలయం పక్కన వున్న శివునికి విద్యాశంకరుడని వ్యవహరిస్తారు. అమ్మవారు పార్వతీమాత. ఈ ఆలయం చుట్టూ 12 రాశిస్తంభాలున్నాయి. మధ్యలోని పద్మములో సూర్యుడున్నాడు. స్తంభాలపై రాశులు చెక్కబడి ఉన్నాయి. ఏ రాశిలో సూర్యుడుంటే ఆ రాశి స్తంభంపై తొలి సూర్యకిరణాలు పడతాయి. ఇలాంటి వాస్తు విజ్ఞానం దేశంలోని ఏ పుణ్యక్షేత్రంలోను కనిపించదు. శారదామాత ఆలయం బయట వైపున గోపురం పైభాగంలో కార్తవీర్యార్జునుడు దర్శనమిస్తాడు. ఎవరైనా సరే ధన, కనక, వస్తు, వాహనాది విలువైన వస్తువుల్ని పోగొట్టుకున్నవారు కార్తవీర్యార్జునుకి మొరపెట్టుకుంటే చాలు తప్పకుండా వారికి దొరుకుతాయని భక్తుల విశ్వాసం. అలాగే ఇదే ప్రాంగణంలో గరుడు, ఆంజనేయ, జనార్ధన స్వామి వార్ల మందిరాలున్నాయి.



మహా మాతృశ్రీ తంగిరాల అనంతలక్ష్మమ్మ గారు (శ్రీ జగద్గురువులు శ్రీశ్రీ భారతీ తీర్థమహాస్వామి పూర్వాశ్రమంలో మాతృమూర్తి)

శృంగేరిలో దేవి శారదాంబ ఆలయం ఎంతటి పవిత్రమైనదో ఇక్కడి శారదాపీఠం కూడా అంతే ప్రసిద్ధమైంది. ఈ పీఠాన్ని దర్శించకుండా శృంగేరి తీర్థయాత్ర పరిపూర్ణం కాదు. ఇక్కడ గురుపరంపర పన్నెండు వందల సంవత్సరాలుగా అప్రతిహతంగా కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుతం శారదాపీఠానికి పీఠాధిపతిగా పరమపూజ్య శ్రీ భారతీ తీర్థులవారు వ్యవహరిస్తున్నారు. ఆయన ముప్పై ఆరవ  శృంగేరీ గురుపీఠాధిపతులు.

ఆలయానికి సమీపంలోని తుంగభద్రా నదీ తీరంలో సుబ్రహ్మణ్యేశ్వరుడు కొలువు తీరి వున్నాడు. ఆ స్వామి ఈ క్షేత్రానికి క్షేత్రపాలకుడు. దీనికి సమీపంలోనే విద్యాతీర్థ సేతువు దర్శనమిస్తుంది. దానిని దాటివెడితే అదే 'హళే శృంగేరి' అంటే పాత శృంగేరి. ఈ క్షేత్రంలోనే దత్తాత్రేయ పీఠం దర్శనమిస్తుంది. హళే శృంగేరిలో వున్న ఆలయం చిన్నదే అయినా చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. విద్యారణ్యస్వాములవారికి గురుదీక్ష ఇచ్చినవారు పదవపీఠాధిపతి అయిన విద్యాతీర్థులవారు. అందుకే తుంగభద్ర నదిపై నిర్మించిన వంతెనకు విద్యాతీర్థ సేతువు అనే పేరు పెట్టారు. ఇక్కడ శారదా విద్యాపీఠం ఆర్ష విద్య, ఆధ్మాత్మిక సేవలకు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నో సామాజికి సేవా కార్యక్రమాలను కూడా చేపడుతోంది. దేశం నలుమూలలా విస్తరించిన సంస్కృత పాఠశాలల్లో అత్యధిక శాతం ఈ పీఠానికి చెందినవారే. శారదా ధన్వంతరి వైద్యశాల, సంచార వైద్యశాలలు, భోజనశాల, యాత్రికుల సౌకర్యార్థం ఈ పీఠం నడుపుతోంది. కాశీలోని గంగానదిలో స్నానం చేసి, విశాలాక్షి, అమ్మవారిని పూజించి, శృంగేరిలోని తుంగభద్రానదిలో నీరుతాగి శారదాదేవిని పూజిస్తే అనంతమైన పుణ్యఫలాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.

### ప్రస్తుతపీఠాధీశులు
### జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థస్వామివారు

విజయనగర కాలంనాటి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య స్వామి వారికి సములు. తప సంపన్నులు. వేదవేదాంగములను బ్రహ్మ సూత్రములను, వ్యాకరణమును ఔపోసన పట్టిన అగస్త్యులేమోననిపిస్తుంది. శృంగేరిలో వీరు వేదవిద్యాభ్యాసనం చేస్తున్నప్పుడు ఈ బ్రహ్మ తేజశ్శాలి ఎపుడు శారదాపీఠం అధిష్టిస్తారా అని చూసాను. కొంతసేపు మాట్లాడాను. అప్పుడేవారు ప్రియబాషిణులు సర్వ విద్యాపారంగతులు. శంకరపీఠాధీశులైన తరువాత శృంగేరి పీఠం దర్శించకపోవడం నా దురదృష్టం. కానీ చెన్నయ్ తిరుపతి మరలా చెన్నయ్‌ల్లో వారిని దర్శించి పట్టు శాలువ మంత్రాక్షతలను గ్రహించంగా ఆనందించాను. ●

# చెన్నపట్టణం - చెరుకుముక్క!

## చెట్‌పట్- చెట్టిపేట! టి.నగర్ త్యాగరాజనగరం! జార్జిటౌను- షావుకారుపేట! వాషర్‌మెన్‌పేట- చాకలిపేట!



కోరిన విద్యల కెల్ల ఒజ్జయై ఉండెడు గణాధిపునిలా తెలుగు వైశ్యులు చెన్నపట్నాన్ని అన్ని విధాలా అభ్యున్నతికి కారణమై, జాబిలి వెన్నెలకు తిలకము దిద్దినట్టుగ మహానగరముగా తీర్చిదిద్దుటకు కారకులైనారనుటలో అతిశయోక్తిలేదు. పూరిపాకలలతో, పెంకుటిళ్ళతో ఉన్న పట్టణాన్ని కణుపుల్లేని చెరుకుగడలా మధురమనోహరమైన భవనాలను నిర్మించి, జైపూర్‌లా తీర్చిదిద్దిని ఖ్యాతి నామ పెరుమాళ్ చెట్టి సంతతి వారికి చెందుతుంది. ఈ నామా కుటుంబంవారు వ్యాపారం నిమితార్థం చెన్నపట్టణానికి వచ్చారు. అంతక్రితమే మహానగరంగా ప్రసిద్ధిపొందిన కలకత్తా నగరంలో తాడి ప్రమాణపు ఎత్తులో, గెడకర్రకు కణుపులుగా ఉన్నట్టుగా అంతస్థుల మీది అంతస్థుల భవనాలు నిండి ఉండేది. జనసమర్థమూ ఎక్కువే. సముద్రతీరమూ, ఓడరేవు ఉన్నకారణంగా తెల్లదొరలు వ్యాపార మిషతో అక్కడ అడుగుపెట్టడంతో వారికది కేంద్రమై ఆకాశమంత ఎత్తు భవనాలు నిర్మాణం కావించడానికి కారణమైనది. హుగ్లీ నదికివతల ఉన్న పాత కలకత్తా నగరము, ఇళ్ళు, ఒంటి ఎందుకో ఉన్నట్టుండి తెల్లదొరలకు చెన్నపట్ణంపై దృష్టిపడింది. సాగరతీరంలోనే వాళ్ళు భవన నిర్మాణం ప్రారంభించారు. వారు కట్టుకున్నదే సైంట్ జార్జికోట. మెల్లిమెల్లిగా చంద్రగిరి రాజులతో పొత్తు పెట్టుకుని, ఇప్పుడు షావుకారుపేటగా పిలువబడే జార్జిటౌను వరకూ స్థావరమును పెంచుకొంటూ, రిప్పన్ బిల్డింగు (నేటి కార్పొరేషన్ భవనం) వరకూ మెల్లగా ఎలుక గుర్రము మీద ఏడేడు భువనాలు పయనించే గణనాధునిలా జార్జిటౌను నుంచీ సెంటు థామస్ మౌంటు వరకూ విస్తరించుకునిపోయారు. అందుకే ఆ సువిస్తరణ బాట మౌంట్ రోడ్డయింది.

విద్య, సద్బుద్ధి, వితరణ, వాణిజ్యం కళల్లో ప్రసిద్ధులైన ఆర్యవైశ్యుల ఉనికికి సహజీవనం, సమభావం, సామరస్యం, విద్య, కళాసాహిత్య పోషణాదులు, తత్వ చింతన, వ్యాపారం వారికి భద్రగణాలయ్యాయి. పైగా భయ, సందేహ, సంకోచ, ఉద్వేగాలకు గురికాని సౌమ్యస్వభావం వారిని స్నేహసార్వభౌములుగా సంఘంలో విలువను కొని తెచ్చింది. ఊరు సహజీవనం, తీరు సమభావంగా, లోకకళ్యాణ ప్రదంగా ఉండాలనే సత్సంకల్పంతో శ్రమతత్వంతో శ్రీమంతులై, వారికివారే సుస్థిరత కల్పించుకున్నారు.

నామ పెరుమాళ్‌చెట్టి (నంబెరుమాళ్‌చెట్టి అని కూడా అంటారు) మద్రాసు విశ్వవిద్యాలయంలో సంస్కృతంలో పట్టా అందుకున్నారు. తండ్రి చేస్తున్న వ్యాపారంలో అడుగిడకుండా సివిల్ కాంట్రాక్టు రంగంలో కాలూని చెట్‌పట్ ప్రాంతంలో భూగర్భ మురుగు కాలువ నిర్మించే పనికి ఒప్పుదల చేసుకున్నారు. ఆయన పనితీరు వ్యవహార శైలి తెల్లదొరల మొప్పుదల పొందింది. దానితో దొరలు పూనమల్లిరహదారి (హైరోడ్డు) నానుకుని విక్టోరియా పబ్లిక్‌హాలును నిర్మించే భవన నిర్మాణపు పనిని ఒప్పగించారు. బ్రిటిష్ భవన శిల్పి హెన్రీతో కలిసి పెద్దపోస్టాఫీసు నిర్మించే పనిలో భాగస్వామ్యంతో స్వంతశైలిలో నిర్మించారు. ఈ రెండు భవన నిర్మాణశైలిని మెచ్చుకుని తనతో ఉండమని హెన్రీ చెట్టిగారిని కోరారు.


**చెన్నై నగరానికి వందల సంవత్సరాల చరిత్ర ఉండడమే కాదు తెలుగు వైశ్యులకు వందల సంవత్సరాల కృషి ఉన్నది. ఇక్కడి భవనాలు ఖ్యాతి గాంచాయి. స్థానిక భవనాల్లో తెలుగువారి భాగస్వామ్యం ఉంది. తాడికొండ నామపెరుమాళ్ శెట్టి. ఈయన చెన్నైలో సుమారు వంద ప్రముఖ భవనాలు నిర్మించారు. నగరంలో తొలికారు యజమానీ పెరుమాళ్‌శెట్టి. ఆయన నిర్మించిన భవనాలన్నీ ఎరుపురంగులో, అరబిక్ శైలిలో ఏదో అపూర్వమైన శిల్పకళ దాగినట్లుంటుంది. వందభవనాలు నిర్మించి శతభవనాల రూపకర్తగా పేరొందారు.**

వీరి నేతృత్వంలో మద్రాసు హైకోర్టు, మద్రాసు లా కాలేజీ, బ్యాంక్ ఆఫ్ మద్రాసు (నేడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధమైంది) ఎగ్మూరు మ్యూజియంలోని విక్టోరియా స్మారక హాలు (నేడు జాతీయ ఆర్ట్ గ్యాలరీగా ప్రసిద్ధమైంది) తదితరాలు వెలిశాయి.

### హెన్రీ ఇర్విన్ మరణానంతరం...

ఇర్విన్ మరణానంతరం అతడి సహాయకుడు జిఎస్టీ హారిస్‌తో కలిసి నామ పెరుమాళ్ కట్టడాలు నిర్మించారు. నేటి చైనాబజారు రోడ్డులోని వైఎంసిఏ (యుడ్ మార్స్ క్రిస్టియన్ ఆసోసియేషన్) బిల్డింగ్ నిర్మించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సగం భవంతి, ఎగ్మూరు మ్యూజియంలోని థియేటర్‌ను నామపెరుమాళే రూపొం దించారు. నామ పెరుమాళ్ నిర్మించిన 100వ భవనం పేరు నేషనల్ బ్యాంక్ బిల్డింగ్. రాజాజీ శాలైలో ఉన్న ఈ భవంతిని రోడ్డు విస్తరణ పనుల కారణంగా ధ్వంసం చేశారు. ట్రిప్లికేన్ బిగ్ స్ట్రీట్‌లోని హిందూ హైస్కూలు, ప్రెసిడెన్సీ విద్యార్థుల కోసం నిర్మించిన విక్టోరియా హాస్టల్‌సైతం తాడికొండ చేత్తులో జీవం పోసుకున్న భవంతులే. నగరంలో ఎర్రని ఇటుకలతో ఏ భవంతి కనిపించినా అది నామ పెరుమాళ్‌దేనని కచ్చితంగా చెబుతారు స్థానికులు.

నామపెరుమాళ్ తాను నిర్మించే భవంతుల కోసం బయటనుంచి ఇటుకలు తెప్పించుకునేవారు కాదు. నగరంలోని పచ్చయప్ప కళాశాల **(మిగతా 22వ పేజీలో)**



# హా! హతవిధీ!

## కుమార్తెను బ్రతికించు కోవడం కోసం తల్లి తన కిడ్నీలు అమ్ముకోవాలా?



సత్యం కోసం హరిశ్చంద్రుడు భార్యాబిడ్డలనూ, తననూ అమ్ముకున్న సత్యధర్మయుత భారతదేశం. భాగ్యలక్ష్మీనిలయం. దాన ధర్మాల ఆలయం. ఒకరి బాధను మరొకరు ఆదుకునే ఆదర ఆదర్శ ఆపద్ధర్మ దేశం. ప్రజలను ప్రజలే పాలించాలనెడి ప్రజా స్వామ్యదేశం. సౌమ్యదేశం. సస్యశ్యామల కోమలదేశం. స్త్రీని దేవతగా, తల్లిగా, చెల్లిగా కుమార్తెగా పూజించిన ఈ భారతదేశంలో స్త్రీలను కామదాహం తీర్చే పరికరంగా బానిసగా చూస్తూ, హింసిస్తూ, అత్యాచారం చేస్తూ, హత్యలు చేసే దేశంగా మారిపోయింది. భ్రూణహత్యలు నిరంతరమూ చేస్తున్న పవిత్ర భారతదేశం పరమ దారుణ, రణ దేశంగా మారిపోయింది. దేవుడి గుళ్ళకు నిరతమూ రాత్రనక, పగలనక, ఎండనక లక్షల కొలదీ భక్తులుగా వెడుతూ, కోట్లకొద్దీ రూపాయలను, బంగారు తొడుగులను కానుకలుగా యిస్తూ, పొర్లు దండాలు చేస్తున్న భక్తుల్లో పిల్లికి సహితమూ పిడికెడు బిచ్చం వేయనివారున్నారని ఈ తల్లి తల్లడిల్లిన హృదయం తెరచిన పేజీలా చెబుతుంది:

**నా కూతురిని బ్రతికించుకోవడానికి నా కెలాటి ఆధారమూలేదు!**


**ఖరీదైన జబ్బుతో బాధపడుతున్న నా కూతుర్ని నా కిడ్నీలు అమ్మి బ్రతికించుకొంటాను– ఇదీ అమ్మ ఆక్రందన!!**

**సౌభాగ్య భారతపాలకులారా! దౌర్భాగ్య భారత రాజకీయనాయకులారా!**

**వినండి! వివేకముంటే ఆదుకోండి! ఆడపిల్ల ప్రాణం నిలపండి!!**

అంటుంది నారాయణపేటకు చెందిన బసవరాజు భార్య అనుసూయమ్మ. భర్తపోయాడు. పుట్టిన ఆడపిల్లల్ని భారమని చంపేసే ఈ రోజుల్లో భర్తపోయినా టైలరింగ్ వృత్తి చేస్తూ ఏకైక సంతానమైన కుమార్తె శారదకు చదువు చెప్పిస్తూ కళ్ళల్లో పెట్టుకుని ముద్దుగా పెంచుతూంది. 15 సంవత్సరాల ఆ అమ్మాయికి అలోజనిక్ బోన్‌మార్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జబ్బు వచ్చింది. కర్ణాటకలోని యానగుంది లోని మాణికేశ్వరి ఆశ్రమపాఠశాలలో 9వ తరగతి చదివిస్తూంది. తల్లీకూతుళ్లు ఆ టైలరింగులో వచ్చే ఆదాయంతో జీవిస్తున్నారు. హైదరాబాద్‌లోని 'నిమ్స్' ఆసుపత్రిలో 3 సం॥ముగా చికిత్స చేస్తూ బాగవుతుందన్నారు. కానీ కాలేదు. దానితో ఆ అమ్మ బెంగుళూరులోని హెల్తుకేర్ గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పించింది. వైద్య చికిత్సలకు రోజుకు రూ.20 వేలు ఖర్చవుతున్నది. శస్త్రచికిత్స చేస్తే కాని నయం కాదనీ, 20 లక్షలు ఖర్చవుతుందన్నారు. ఇప్పటికే లక్ష రూపాయలయిందన్నారు. అంతటి మొత్తం లేదనీ, తనదగ్గరున్న ఆస్తి 'కిడ్నీలనీ' వాటిని అమ్మి శారదకు వైద్యం చేసుకుని బ్రతికించుకుంటానని, ఎవరైనా ఆపన్న హస్తం అందిస్తే దైవంలా ఆరాధిస్తానని అంటోంది. అవినీతి ఈ కలియుగంలో ఎవరున్నారు? ఎవరు చేస్తారు? (కార్పొరేటు ఆసుపత్రులకు దాహం ఎక్కువైంది. దాతలు కరువయ్యారు. ప్రభుత్వం ఆదుకోదు. దేవుడా! ఇలాటి దీనులను నీవే రక్షించాలి!

(నారాయణపేట ప్రభాతవార్త, వార్త మేనేజర్ సెల్ 9640450143 సమాచార సౌజన్యంతో– దాతలు పై నెంబర్నే సంప్రదించండి.) ●




## చెట్టిగారు నిర్మించిన భవనాల్లో విక్టోరియా హాలు కొక విశిష్ట చరిత్ర ఉంది!

విక్టోరియా మహారాణి స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఈ బృహద్భవనంలో విశాలమైన హాలులూ, పెద్ద పెద్ద గదులతో రెండు అంతస్థులు నిర్మించారు. ఈ భవననిర్మాణానికి ఎందరో తెలుగు దాతలు విరాళములిచ్చి నిర్మింపజేశారు. స్థానిక సభలూ, సమావేశాలకనువుగా 'విక్టోరియా పబ్లిక్ హాలు (వి.పి.హాలు)గా పేరుపెట్టారు. స్వామి వివేకానంద వంటి వేదాంతవేత్తలెందరో ఇందు ఉపన్యాసాలిచ్చారు. పమ్మల్ సంబంధ మొదలియార్ వంటివారు నాటక వేదికగా చేసుకుని నాటక ప్రదర్శనలిచ్చారు. స్థానం నరసింహారావు వంటి మహానటులు, వేదం వెంకట్రాయశాస్త్రి వంటి నాటక రచయితలూ ఇక్కడ నాటకాలను ప్రదర్శించారు. పెద్దపెద్ద నాయకులిక్కడ ఉపన్యాసాలిచ్చారు. అంతకన్న విశేషమేమన **చెన్నపురి ఆంధ్ర మహాసభ** నిర్వహణలో దశాబ్దాలపాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయ్. అన్నాదురై వంటి మహానాయకులు **ఆంధ్ర మహాసభ** కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చాలామంది చెన్నపురి ఆంధ్ర మహాసభ భవనంగానే తెలుగు వెలుగుతో వెలిగిందని భావించారు. ఇప్పటికైనా స్థానిక తెలుగు పెద్దలు సంఘటితంగా ప్రయత్నించి 'ఆంధ్రాభవన్'గా తీర్చిదిద్దవచ్చు!

**(21వ పేజీ తరువాయి)** వద్ద ఆయన సొంతంగా ఒక ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకున్నారు. అక్కడ తయారైన ఇటుకలనే నిర్మాణాలకు ఉపయోగించేవారు. భవంతులకు అవసరమైన కలప, టేకును కేరళ, బర్మా నుంచి దిగుమతి చేసుకునేవారు. వీటిని కావల్సిన ఆకృతిలో మలచుకునేందుకు వడపళనిలోని త్రిచూర్ టింబర్ అండ్ సామిల్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ మిల్లులో 1900 సం॥ము 200 మంది పనిచేసేవారు. ఇక్కడ ఫినిషింగ్ అయిన కలపను యూరప్, అమెరికా, దక్షిణాఫ్రికాలకు ఎగుమతి చేసేవారు. కలపను మద్రాసుకు చేరవేయడం కోసం బ్రిటిష్ రైల్వే అధికారుల నుంచి నామపెరుమాళ్ అనుమతి పొందారు. తిరువళ్ళూరు నుంచి మద్రాసు వరకు ఒక ప్రత్యేక రైలు మార్గాన్ని, చిన్న స్టేషన్‌ను నిర్మించేందుకు అనుమతి పొందారు.

1900నాటికల్లా నామ పెరుమాళ్ చెన్నైలోని సంపన్నులలో ఒకరిగా ఎదిగారు. జార్జిటౌన్‌లోని పూర్వీకుల ఆనందభవనం నుంచి కీల్పాక్‌లోని జారెట్స్ గార్డెన్‌కు తన మకాం మార్చారు. చెన్నైలో తొలి రియల్ ఎస్టేట్ వ్యాపారిగా నామపెరుమాళ్ ప్రసిద్ధికెక్కారు. కూవం, కాసా మేజర్ రోఉడ్డ, పాంథియన్ రోడ్డు, చెట్‌పేట్ వంటి ప్రాంతాల్లో అప్పట్లోనే ఆయనకు రెండువేల గ్రౌండ్ల స్థలాలుండేవి.

నామపెరుమాళ్ ఉంటున్న ప్రాంతాన్ని అప్పట్లో శెట్టిపేట అని పిలిచేవారు. కాలక్రమంలో ఈ శెట్టిపదం చెట్టిగా, తర్వాత చెట్‌గా మారింది. నేడు చెట్‌పట్‌గా పిలుస్తున్నారు. నామ పెరుమాళ్‌కు 100 సంఖ్య కలిసిరాలేదు. ఆయన కట్టిన వందభవంతుల్లో ఒక దానిని ప్రభుత్వం రోడ్డు విస్తరణల కోసం కూల్చివేసింది. ఈ కారణంగానే ఆయన నగరంలో 99 గృహాలను మాత్రమే క్రయం చేసారు.

ఆయన జాతి గుర్రాలను కొని సాకేవారు. చెన్నైలో తొలి కారు యజమానీ నామపెరుమాళే! ఆయన వద్ద ఫ్రెంచి దేశానికి చెందిన డిడియోన్ కారుండేది. దీనిని నెంబరు ఎంసీ–03, నగరంలోని మెకానికోలాస్ రోడ్డులోని 64 గ్రౌండ్ల స్థలంలో నామపెరుమాళ్ కట్టిన 'క్రయినంత' భవంతి నిర్మాణ అద్భుతంగా భాసిల్లుతోంది. నామ పెరుమాళ్ భవన నిర్మాతగానే మిగిలిపోలేదు. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడిగా, నేషనల్ బ్యాంక్ ప్రథమ భారతీయ డైరెక్టర్‌గా పదవులు అలంకరించారు. ఆయన 1901లో రావు సాహెబ్ బిరుదు, 1923లో దివాన్ బహద్దూర్ గౌరవాన్ని పొందారు. ప్రముఖ గణితశాస్త్రవేత్త శ్రీనివాసరామానుజానికి తన ఇంట్లో ఆశ్రయం యిచ్చారు. వైద్య సేవలందించారు. చెట్టిగారు 1925లో మరణించారు. ఆయన పేరు మీద సుమారు 50 ట్రస్టులు ప్రజలకు సేవలందిస్తున్నాయి. ఆ మార్గంలోనే అనేకమంది వైశ్యులు ట్రస్టులు ప్రారంభించి విద్యాభివృద్ధికి దానధర్మాలకూ కారకులయ్యారు. ●

# వ్యవసాయాన్ని రసాయనిక ఎరువులతోను, యాంత్రిక పనిముట్లులతో నాశనం చేస్తున్నారు!



విషపు ఎరువులసృష్టికి కారణమైన శాస్త్రవేత్తలు తరువాత తాముచేసిన తప్పులను తెలుసుకుని తమ జీవిత చరమాంకమున చేసిన తప్పుకు పశ్చాతాపం పడతారు! "నేను భగవంతుని సృష్టిలో అనవసరంగా తల దూర్చి తప్పుచేసి ఆ తప్పుకు తగిన సరైన ఆనారోగ్య శిక్షను అనుభవిస్తున్నాను. నేను భగవంతుని సృష్టిని మెరుగుపరచగలనని గుడ్డిగా నమ్మి ఒక భయంకర విపత్తుకు కారణమైన ఒక అల్ప, శక్తిహీన చీడపురుగును" అని తానుచేసిన తప్పును దిద్దుకోలేక పోయానని ఓ శాస్త్రవేత్త బాధపడ్డాడు.

అన్ని దేశాలలో రైతుసోదరులంతా ఈ తాత్కాలిక ఫలితాలను చూసి ఆశపడి, భ్రమపడి, వీటిని వాడటానికి అలవాటుపడి, క్రమక్రమంగా పశుసంపదను కోల్పోయారు. కనీస శారీరకశ్రమకు దూరమై రోగిష్టులుగా మారిపోతున్నారు. మనదేశంలో గత యాభై సంవత్సరాలుగా రసాయనిక ఎరువుల వాడకం మొదలై, అన్ని ఆహారాపదార్థాల దిగుబడి పెరిగింది కానీ, ఆ పదార్థాలలోని పోషకవిలువలు బాగా తగ్గిపోయాయి. వాటిలోని విషప్రభావం వల్ల ప్రజలంతా చిన్నా పెద్ద అన్న తేడాలేకుండా అనేక దీర్ఘకాల విషరోగాలకు గురియౌతున్నారు.

మన భారతీయ వ్యవసాయ చరిత్ర నిరుపమాన మైనది. క్రీస్తు పూర్వమే ఇతర ప్రపంచ దేశాలు కళ్ళు తెరువకముందే మనదేశంలో వ్యవసాయ విధానం మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లింది. మన పూర్వీకులైన రైతులు మనదేశంలో పశువుల మలపుటెరువులతోనే పంటను పండించారు. 1770 సంవత్సరంలో థామస్ బెర్నార్డ్ అనే ఆంగ్లేయ ఇంజనీరు మనదేశంలో పర్యటిస్తూ చెంగల్పట్టు జిల్లాలో ఎనిమిది వందల గ్రామాలు సర్వే చేశాడు. ఆ సర్వేలో నూటముప్పె గ్రామాలలో వరి దిగుబడి హెక్టారుకు 8.2 టన్నులు. మరి కొన్ని గ్రామాలలో పదిటన్నుల దిగుబడి కూడా దాటిందని ఆయన తెలియజేశారు.



1832లో బ్రిటిష్ పార్లమెంట్ కమిటీ (House of Commerce) డాక్టర్ వాలిక్ అనే శాస్త్రవేత్తను "భారతదేశపు వ్యవసాయరంగంలో ఏవైనా గొప్పమార్పులు చేయాల్సిన అవసరం వుందా" అని అడిగినప్పుడు ఆయన ఎటువంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదంటూ ఉదాహరణకు "మనం మరో వెయ్యి సంవత్సరాలు ఈ భూమిపైన ఆరోగ్యంగా జీవించాలనుకుంటే ఆ దేశపు వరిపంటలో ఎటువంటి మార్పులు చేయకూడదు" అని ఖచ్చితమైన సమాధానం చెప్పారు.

ఈ సమాధానం ఈనాడు మనం గుర్తుచేసుకుంటే, ఆనాటి మన పూర్వీకుల వ్యవసాయ నైపుణ్యత ఈనాడు ఏమైంది? అంతటి అపురూపమైన అధిక ఫలితాలను పొందిన దేశీయ వ్యవసాయవిధానాన్ని విడిచిపెట్టి హరితవిప్లవం పేరుతో దేశంలో ప్రవేశించిన విదేశీ విషవ్యవసాయ విధానానికి బానిసలై, మన రైతులంతా రసాయనఎరువుల కోసం రోడ్లెక్కి, పడిగాపులుపడుతున్నారు. ఈ విషపు ఎరువులతో మనదేశ ప్రజలంతా తీవ్ర అనారోగ్యంతో తరతరాల వరకు కోలుకోలేని రోగాలతో సర్వనాశనమైపోతున్నారు. ప్రకృతి పర్యావరణం ఈ విషపు ఎరువులధాటికి మరింతగా భ్రష్టుపట్టి భారతజాతిని బలితీసుకోవడానికి సిద్ధమవుతుంది. దేశ పాలకులు, దేశీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు, వెంటనే యుద్ధప్రాతిపదికన ఈ విషరసాయన ఎరువుల నిషేధ కార్యక్రమాన్ని ప్రారంభించాలి. రైతులు కూడా తాము దేశానికి వెన్నముకలమని తమ శ్రమ తోనే జాతి సుసంపన్నం కాగలుగుతుందని గుర్తుచేసుకొని దేశీయ వ్యవసాయాన్ని అనుసరించి తీరాలి.

ఆ విధంగా అందరూ కలిసి మన వనరులను సమీకరించుకొని, విత్తనశక్తిని భూమి శక్తిని పెంచుకుంటూ దేశాన్ని స్వర్ణ భారతంగా మార్చడానికి ప్రయత్నించాలి.

మనదేశం వ్యవసాయక దేశం. యంత్రాలతో పనిలేకుండా, దిగుడు బావుల నీటిని ఏతంతో తోడి, చిన్న బోదుల ద్వారా చేలకు అందచేసేవారు. పొలాల్లో పశువుల్ని కట్టి, వాటి మలాలతో తడిసిన పెంటను ఎరువులుగా వాడేవాడు. నాగలికి ఎడ్లను కట్టి పొలం దున్నేవాడు. పారలతో మట్టిని తిరగవేస్తూ కలుపు తీసేవాడు. అధిక ధాన్యం దిగుబడి కావడమే గాకుండా, గడ్డి 'పశు'గ్రాసంగా లభించేది. వానపాముల సాయంతో భూమి గుల్లయ్యేది. నీటివాటంతో వరి మొక్కలు నాటడం సులభమయ్యేది. విరివిగా ఆడా మగా కూలీలకు పని ఉండేది. వాళ్ళకు కూడా ధాన్యం యిచ్చేవాడు. ఇప్పుడు ట్రాక్టర్లూ, మరనాగళ్ళూ వచ్చిన తరువాత కూలీలకు పని తగ్గింది. రైతుకు కాయకష్టం లేక రోగాల వాతబడు తున్నాడు. పశువులు తగ్గడంతో పాడి సంపద తగ్గింది. రైతు విద్యుచ్ఛక్తిపై ఆధారపడ్తున్నాడు. ఆనాడలా కాదు భూమినే తల్లిగా భావించి, సహజ ఎరువులతో పండించడమే గాకుండా విత్తనాలను తానే నిలవవేసుకుని, చేలలో తానే చల్లి, మొలకలెత్తిన వరి నాటులనే నాటుతూ, పదిమంది కూలీలను పెట్టుకుని, పంట పండిన తరువాత వారిచే కోయించి, వరివన్నెలను ఓ బల్లపై కొడు తూనో, పశువులచే తొక్కించి, ధాన్యాన్ని రాశులుగా పోసి కూలీలందరికీ కుంచాలతో పోసి, బిచ్చగాళ్ళకూ, ఊళ్ళోని పంతుళ్ళకూ యిచ్చిన తరువాతే తాను ఇంటికి వాడుకునేవాడు. అందుకే ఆనాటి రైతును 'అన్నదాత' అన్నారు. ఈనాటి రైతును అలా పిలవగలమా? ధాన్యాన్ని మూటగట్టి మిల్లులకు, ప్రభుత్వానికీ వ్యాపారులకు విక్రయించే వాణ్ణేమనాలి? ●

# మానవత్వాన్ని పెంచడానికీ, మనిషినీ మనిషినీ కలపడానికే మతములు పుట్టాయ్!

## మంచి ఆశయాలతోనే మహమ్మద్ ప్రవక్త ఇస్లాము మతాన్ని స్థాపించాడు!!

### -మరిలాటప్పుడు ముస్లిములో హింసాత్మకులూ, దౌర్జన్యపరులూ, దుండగులూ ఎలా పుట్టారు? నేటికి దురంతమెలా సాగుతుంది??-



హిందూ రాజుల యందు ఐక మత్యము లేకపోవడం, శాంతి యందు అపేక్షయో, క్షమాధికమో, యుద్ధనైపుణ్యలోపమో, తగినంత అశ్వములూ, మారణాయుధములు లేకపోవడమూ ఒక కారణమైతే, హిందూ ఆలయాల్లోనూ, మూల దేవతామూర్తుల్లోనూ, ఆలయ కోశాగారముల్లోనూ బంగారు నగలూ, కోట్లాది రూకల విలువ చేసే వజ్ర వైఢూర్య, రత్నరాశులూ, వెండి బంగారు నాణెములుండటంతో వారి కన్నులు పడి, గజినీ, గోరీ, బాబర్ వంటి ముష్కరులు దండయాత్రలు చేయడం, దేవాలయములను ధ్వంసం చేసి దోచుకోవడంతోబాటు, వాటిని పడగొట్టడం, కొందరు యిక్కడే ఉండి మెరుపు దాడులు చేసి, బలహీనవర్గాలపై బలవంతంగానో, తమవద్దనున్నధనాన్ని యిచ్చో వారి వారిని మతావేశంతో, మతములో కలుపుకోవడం ప్రారంభించారు. ఎందరో బ్రాహ్మణుల పిలకల్ను కోసి, జంధ్యాలు తెంపి, వారి స్త్రీలను చెరిచి, తమ మతంలో కలుపుకోవడం జరిగింది. అలా మతం మారినవారు, అరబ్బు యితర దేశాల్లోని ముస్లిములకు తోడుగా ఉంటూ, ఇక్కడి బలహీన రాజుల్ని ఓడించి, రాజ్యాలు ఆక్రమించడం, దండుదండుగా వచ్చి దోచుకోవడంతో (ఇప్పటికీ అదే జరుగుతోంది) దురాక్రమణలూ పెచ్చుపెరిగిపోతున్నాయ్. శ్రీకృష్ణదేవరాయలు, ఛత్రపతి శివాజీ, పృథ్వీరాజ్, ప్రతాపరుద్రుడు హిందు రాజులు వార్నెదుర్కొని తరిమిననూ, తరువాత సమర్థులైన రాజులు, ఆయుధసామగ్రి, నాయకులు లేకపోవడంతో ఈనాటికి వారి దోపిడీ సాగుతోంది.

## మహమ్మదు ప్రవక్త సూక్తులు

1 ఆకలిగొన్నవానికి అన్నమిడుము. వ్యాధి పీడితుల కుపచరింపుము. చెరయందున్న వారిని, వారు బంధితులై యుండుట అన్యాయమగునేని విడుదలచేయుము. బాధపడుచుండు వాడెవడైననుగాని, వానికి తోడ్పడుము.

2 ఎవరి చేతికి తాను చిక్కిన తన్ను హింసించునో, అతడు తన చేతికి చిక్కినప్పుడు అతనిని మన్నించువాడు దేవుని సన్నిధానమున అత్యంతాదరమునకు పాత్రుడగును.

3) చిన్నవారి పట్ల ప్రేమలేనివాడును, పెద్దవారి ప్రఖ్యాతినాదరింపనివాడును మనవాడు కాడు. ఎవరు న్యాయమైన దానిని విధింపడో అన్యాయమైన దానిని నిషేధింపడో అతడు మనవాడు కాడు.

4) ఎవరివలన మానవకోటికి మేలు కలుగునో వాడే మానవులలో శ్రేష్ఠుడు.

5) కుడిచేతితో ఇచ్చినది ఎడమచేతికి తెలియకుండు రీతిగా చేయబడిన దానము దానములలోకెల్లా శ్రేష్ఠమైనది.

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"

## నిత్య నూతనత్వంగల లేఖ!

(గతంలో ప్రచురితమైనప్పటికీ మరల ప్రచురించవలసినవసరమేర్పడింది!)

శ్రీ గోటేటి శ్రీరామారావుగారికి నమస్కరించి డిసెంబర్ 2011 సంచిక చదివిన తర్వాత, మహదానందంతో వ్రాస్తున్నాను. తెలుగునాటిని వదలి, ఖండఖండాంతరల్లో నివసిస్తూ రాణిస్తున్న తెలుగువారిని గురించి పరిచయం చేస్తున్న మీ పత్రిక, తెలుగువారికి విశిష్ట సేవలను చేస్తూంది. మీ రచనలు, మీ భాష ఆకట్టుకుంటున్నయ్. మీ కృషిని అభినందిస్తున్నాను.

ఇందిరాగాంధీతో ఆరంభమైన 'గాంధీ'ల నాయకత్వం ఉన్నన్నాళ్ళూ, సనాతన ధర్మానికి న్యాయం జరగదని, ఎంతో సాహసంతో అసలు సత్యాన్ని వ్రాశారు. వీరు ధన్యులు. సనాతన ధర్మాన్ని నాశనం చేయడానికి హిందువులను క్రిస్టియన్- ముస్లింల పాలన క్రిందపడవేయడానికి, ఇటలీస్త్రీ, దేశద్రోహులను ఉపయోగించుకుని, వ్యూహాత్మకంగా, కాంగ్రెసును ప్రభుత్వాన్ని దాసులుగా ఉపయోగించుకుంటోంది. ప్రస్తుత మతకలహాల బిల్లు చట్టమయితే హిందువులు, స్వాతంత్ర్యాన్ని కోల్పోయి, పరాయివారి దయాదాక్షిణ్యాల మీద బ్రతకవలసి వస్తుంది.

మీరికొంతకాలం క్రితం పోస్టల్ ఛార్జీలకై కొంత సొమ్మును పంపమన్నారు. వెయ్యి రూ॥లకు చెక్ పంపుతున్నాను. మీ కృషి శ్లాఘనీయమైంది.

ఒక సూచన, ఎవరిని గురించి మీరు ప్రముఖాంధ్రలో వ్రాస్తున్నారో, వారి చిరునామా, ఇ-మెయిల్, దూరవాణి సంఖ్యలు ఇస్తే వారినభినందించడానికి, అన్యోన్యతను పెంచుకొనడానికి వీలవుతుంది. ఉ॥ మలేశియాలోని మల్లు సుబ్రహ్మణ్యంగారు వంటివారు.

దీనితోబాటు ఇటీవలి నా వ్యాసాల ప్రతులను, పత్రికనూ రచయింపజేసి, శ్రీమహాభారత సూక్తి సుధార్ణవాన్ని పంపుచున్నాను. నే వ్రాసినదాని పీఠికను చదవండి. మీరాయురారోగ్యములతో సంతోషముగా తెలుగుతల్లి, తెలుగుబిడ్డల సేవలో, శతవసంతాలపాటు మనాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

భవదీయుడు త్రిపురనేని హనుమాన్‌చౌదరి

08.12.11

# దేశభవిష్యత్తు బాగుపడాలంటే యువతలో భారతతత్వ చింతన పెరగాలి!

## ఆధ్యాత్మిక తత్పరుడు వి.ఎస్.ఆర్. మూర్తి!

**- దేశవిదేశాల్లో 14 వేల ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు -**



ఆయన సరస్వతీ ప్రసన్నుడనే చెప్పాలి. వాక్కులో వాగ్దేవి ఉన్నది. సత్యత ఉన్నది. సాత్వికత ఉన్నది. సారస్వమైన సరళమైన సుందరమైన వాగ్భూషణమున్నది. ఆయన గళం, కలములలో ఏది గొప్పదన్నది చెప్పాలంటే నాకు సాధ్యం కాదు. ఉపన్యసిస్తున్నపుడు వెనుకటితరం చెరుకువాడ నర్సింహం పంతులుగారు స్ఫురణకు వస్తారు. రూపంలో నా పాతమిత్రుడు, సుప్రసిద్ధ సినిమా నటుడైన సిహెచ్ నారాయణరావు గుర్తుకు వస్తారు.


ఆధ్యాత్మిక వాతావరణం కల కుటుంబంలో పుట్టినందువల్లనో ఏమో పురాణేతిహాస చరిత్రలన్నీ పుక్కిటపట్టారు. వేదసారమెరిగిన విద్వద్భూషితులూ, ఋషి సంప్రదాయ ఆచార్యులతో అతి సన్నిహితంగా మెలిగిన కారణంగా భారతీయ ఆధ్మాత్మికత్వం ఆయన శరీర కణకణములోనూ జీర్ణించుకుపోయింది. ఇన్నీ చెబుతూ ఆయన పేరు చెప్పలేదు కదూ! ఆయన పేరుకోసం తపనపడేవాడు కాదు. ఆగమరూపుడూ, ఆగమవేద్యుడూ, పుంసా మోహనరూపుడైన శ్రీరామచంద్రమూర్తి పేరే ఆయన పేరు. వల్లూరు శ్రీరామచంద్రమూర్తి, వి.యస్.ఆర్.మూర్తి పిలువబడుతున్న ఆయన ఈ 50 ఏళ్ల ప్రాయానికి ముందే పధ్నాలుగు వేల ఉపన్యాసాలు చేశారంటే ఎంతటి మేధస్సు, వఛస్సు ఆయనలో దాగి ఉన్నదో అంచనా వేయగలం. 10 ఆధ్యాత్మిక గ్రంథాలను రచించారు. విశ్వవ్యాప్తంగా ఎందరెందరో మహనీయుల్ని కలిసారు. భారత తత్వచింతనను ఆకళింపు చేసుకున్నారు. ఆయన చదువుకున్నది మాత్రం ఆయిల్ టెక్నాలజీ. దేశయువతలో మార్పు రావాలంటే భారతీయ తత్వచింతన పెరగాలి అంటారు. పూర్వపు రాష్ట్రపతి అబ్దుల్ కలాముతో కలిసి యువత నుద్దేశిస్తూ ఎన్నో ప్రసంగాలు చేసారు. ఎన్నో వేల సంవత్సరాల ఘనచిత్ర, వేద సంస్కృతీగల భారతదేశం గత 50 సం॥రాలలోనూ ఎంతో మార్పు చెందింది. పురాణ, ఐతిహాసిక చరిత్రలను ప్రజలు మరచిపోయారు. దైవభక్తీ పాపభీతి లేకుండా పోయింది. విద్యా విధానంలో వచ్చిన మార్పుల కారణంగా తాత్వికచింతన నిస్తేజమయింది. అనాదిగా వస్తున్న ఉమ్మడి కుటుంబాలు విచ్చిన్నం కావడంతో, ప్రేమ అనేది కరుగుతూ, పగ అనేది పెరుగుతూ, ద్వేషం అనేది రగులుతూ వస్తున్నది. తల్లిదండ్రులపై, తాత నాయనమ్మలపై, మేనమామ మేనత్తలపైగల బంధాలు మృగ్యమైపోయాయి. భక్తి అన్నది పెరిగిననూ, జనుల్లో సత్యం, ధర్మం, శీలం మృగ్యమయ్యాయి. ఈ దుష్ట నాగరికతను వేళ్ళతో త్రుంచి వేయాలంటే, వేద ధర్మమూ, ఆధ్యాత్మిక చింతనా యువతలో పెరిగేటట్టు చూడాలి. ఇలా ఆయన మస్తిష్కంలో ఎన్ని ఆలోచనలో! ఇకపై తన ఉద్యమం ఆధ్మాత్మిక మార్గంలో నడుపుతూ జనం మనస్సుల్లో ఉన్న మౌఢత్వాన్ని తొలగించాలనే తపనతో అహరహమూ ఆలోచించే నిబద్ధత కల బుద్ధుడాయన. మతం మనిషిని బానిసను చేస్తుంటే, ఆధ్యాత్మికం మనిషిని తేజోవంతుణ్ని చేస్తుందనే విశ్వాసం కలవాడాయన్ను జూచి, నేను ఎంతో సంతోషిస్తున్నాను.

యువతరంలో ఆధ్మాత్మికత చిగురిస్తేనే భారతావనికి భవిత ఉన్నదనే వివేకానందుని మార్గం నెన్నుకున్నవాడాయన. భారతదేశం మరల ప్రపంచ దేశాలకు శాంతి, సహన, సౌకుమార, సామరస్యాన్ని బోధించగల ఆచారపీఠాన్ని అధిష్టుందన్నది ఆయన విశ్వాసం. స్థలాభావంచే పూర్తిగా ఆయన్ను విశ్లేషించలేకపోతున్నాను. ●

**తెనాలికి అనతిదూరంలో ఉన్న తురుమెళ్ళ గ్రామంలో వల్లూరు నాగ భూషణరావు, సరోజినీ దంపతులకు జన్మించారు. ఇంట్లో ఆధ్యత్మిక వాతావరణమే ఆయన్ను ఆధ్యాత్మికవేత్తగా తీర్చిదిద్దింది. ఆయనకు రాజేశ్వరీదేవితో వివాహమైంది. కుమార్తెకు సాంప్రదాయబద్ధంగా శర్వాణి నామకరణం చేసారు. రామేశ్వర్ అను వరునికిచ్చి వివాహం చేసారు. సుఖసంసారం. ప్రపంచమనే కుటుంబానికి సత్య, ధర్మ, శాన్తి, ప్రేమల ప్రచారం ధ్యేయంగా పెట్టుకున్న ఉన్నత సంస్కారములుగల వ్యక్తి.**

**సదా భగవంతునిపై పురాణాలపై మనసు నిలిపి, అన్యచిత్తుడు గాకుండా అసిధారావ్రతంగా జ్ఞానయజ్ఞం చేసేవాడు భాగవుతుడుగాక మరేమంటారు. భాగవతుడే అంటారు. అతడు కవి కావచ్చు. ధర్మోపన్యాకుడు కావచ్చు. వ్యాఖ్యాత కావచ్చు! ఇలా మూడు వర్చస్సుల వచస్సుకలవాడుండడం అరుదని అనుకుంటుండేవాణ్ణి. ఈ మూడు సాస్వసారత్వాలు కలవాడు వి.ఎస్సార్ మూర్తి! విశ్వయోగి విశ్వంజీ విశ్వనగర్ సభలో వ్యాఖ్యానితునిగా పరిచయమైనపుడే నిర్ణయానికి వచ్చాను.**

రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన
ధర రూ. 400/- మాత్రమే
**లక్ష్మీ గవ్వలు**
Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.

- డా॥ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA BAKTHITODAY

:09840259871, 04424837505


BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

## జి.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

# పశు ప్రవృత్తిని పారద్రోలడానికి ఎడతెగని పోరాటం చేయాలి

- స్వామి వివేకానంద



వట్టిమాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయి, దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్. సొంతలాభము కొంతమానుకుని పొరుగువారికి సాయపడవోయ్. గురజాడ అప్పారావుగారి మాటలు నిజమవుతున్నాయి. జనం నాయకులను ప్రశ్నలడగడం ప్రారంభించారు. కోర్టులు అండగా నిలబడుతున్నాయి. మీకు ఏ అభ్యర్థి నచ్చకపోతే నచ్చలేదు అని చెప్పవచ్చు. దానికి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. నేరస్థులు ఎలక్షన్లలో నిలబడకూడదు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అయినా కోర్టుని కాదని రాష్ట్రపతికి పంపిస్తే ఆయన బిల్లును తిప్పి పంపించారు. దైవం ప్రజలవైపు వున్నాడు. మతఘర్షణలు చేసి పరామర్శకు వెళితే అక్కడ నాయకులను నిలదీస్తున్నారు. కానీ దౌర్భాగ్యం ఏమిటంటే రెండు నెలలుగా ఆంధ్రప్రదేశ్‌ని పట్టించుకునే నాయకుడు లేడు. పార్లమెంటులో సేవ్ ఆంధ్ర ప్రదేశ్ అంటే బరబరా యీడ్చుకుని బయట పడేశారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుందంటే దానికి కారణం ఆంధ్రప్రదేశ్ ఎంపీలే.

అయినా ఆంధ్రప్రదేశ్‌ను పట్టించుకునే నాథుడు లేడు. రెండు నెలలుగా ఉద్యమం జరుగుతోంది. ఎంత ఆస్తి నష్టం. ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులు, పిల్లల చదువులు, పెద్దల ఉద్యోగాలు, అమాయకుల ప్రాణాలు ఇవేవి కదిలించలేకపోతున్నాయి. ఈ సమైక్యాంధ్ర ఉద్యమసెగ కలిగయుగదైవం వెంకటేశ్వరస్వామిని విడిచిపెట్టలేదు. అక్కడ కొండమీద బంద్‌లు జరిగాయి. పిల్లల జీవితాలు నాశనం అయిపోతున్నాయి. వారి భవిష్యత్తుకు జవాబు ఎవరిస్తారు. ప్రభుత్వానికి ఏర్పడిన నష్టం ఎలా పూడుస్తారు. మళ్ళీ అది ప్రజల మీద రుద్దుతారా? గోటితో పోయేదానికి గొడ్డలి దెబ్బలా. విశ్వరూపం దాల్చిన ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు. దీనిని ప్రజలే నిర్భయంగా ఎదుర్కోవాలి. ఎదుర్కొంటున్నారు కూడా. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సాధకబాధకాలు వివరించినా వినటం లేదు. ఇంకెవరికి చెప్పుకోవాలి. దుర్బలులకు ఈ లోకంలో స్థానం లేదు. అందుకే మనదేశపు యువతీ యువకులను ఉద్దేశించి స్వామి వివేకానంద ఇచ్చిన మంత్రమే "నిన్ను శారీరకంగా కాని, భౌతికంగా కాని, ఆధ్యాత్మికంగా కాని దుర్బలుణ్ణి చేసేది ఏదయినా దాన్ని విషంలాగ తిరస్కరించ"మన్నారు. ఎంతటి బలమైన సర్పము చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ అన్నారు. అందుకే ఇలా ప్రజా ప్రయోజన ఉద్యమాలలో ప్రజలు పాల్గొనాలి. మన భవిత మనమే నిర్ణయించాలి. ఏ ఒక్క నాయకుడు మిమ్మల్ని నిర్దేశించకూడదు. వాడి స్వార్థ ప్రయోజనాలకు మనల్ని వాడుకోకూడదు. మిక్కిలి జాగరూకతతో వుండాలి.

మళ్ళీ అందరూ వందేమాతరం అంటూ నినదించాలి. నాయకుల బండారం బయటపెట్టాలి. కార్యసాధనకు కంకణం కట్టుకున్న నాయకులు రావాలి. తన స్వీయ సౌఖ్యాన్నే చూసుకుంటూ సోమరి జీవితం, విలాసజీవితం గడిపే నాయకులను ఎదుర్కోవాలి, తగిన గుణం పాఠం చెప్పాలి. జనం తెలివితో వున్నారని ఇప్పుడు నాయకులకు కూడా తెలిసింది. ఇప్పటివరకూ జరిగిన పరిణామాలన్నీ చూస్తే ఇది ప్రజా విజయం. ప్రజలు గట్టిగా ప్రతిఘటించినందువల్ల నాయకులు దిగివచ్చారు. నాయకుల కళ్ళు తెరిపించండి. మీరాపని చేయగలరు, నాకా నమ్మకం వుంది.

## FACE BOOK లో నుంచి తీసుకున్న QUOTE

*కోపంతో మాట్లాడితే గుణాన్ని కోల్పోతారు.*

*అధికంగా మాట్లాడితే ప్రశాంతతను కోల్పోతారు.*

*అనవసరంగా మాట్లాడితే అర్థాన్ని కోల్పోతారు.*

*అహంకారంతో మాట్లాడితే ప్రేమను కోల్పోతారు.*

*అబద్ధాలు మాట్లాడితే పేరును కోల్పోతారు.*

*ఆలోచించి మాట్లాడితే ప్రత్యేకతతో జీవిస్తారు.*

